


ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 90,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,సోమవారం , తేదీ : 29-07-2026

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి



సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు.

ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

నెల్లూరు, ఆగస్టు 2 : సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) నెల్లూరు జిల్లాలోని జగదీశ్‌నగర్‌లో మహా రుద్రాభిషేకం, చండీ హోమం, లలితా సహస్రనామ పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మహా రుద్రాభిషేకం, చండీ హోమం, లలితా సహస్రనామ పారాయణంలో మిగతా..2లో

## బోనాలను గతంలో పట్టించుకోలేదు.. కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా



సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్

గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ

కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి

వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి

హైదరాబాద్: నేడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనాలు కులాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ అని కొనియాడారు. మిగతా..2లో

## ఎస్‌ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం



2

- ఎస్‌ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.
- ఎస్‌ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు.

నల్లగొండ, ఆగస్టు 2 : ఎస్‌ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్‌ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..
# మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క
- అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర



హైదరాబాద్ : సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, మిగతా..2లో

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం



2

- ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.
- ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 2 : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'తల్లి పాలే శిశువుకు తొలి హక్కు. తొలి టీకా' అని తెలిపారు. (ఆదివారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు.

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం.. ఐదుగురి మృతి, 41 మంది గల్లంతు..



2

- ఇండోనేషియాలోని మదురా ద్వీప సమీపంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది.
- ఇవాళ (ఆదివారం) సముద్రంలో ప్రయాణిస్తున్న ఓ ఫెర్రీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఐదుగురు మృతిచెందగా..41 మంది గల్లంతయ్యారు.

జకార్తా: ఇండోనేషియాలోని మదురా ద్వీపం సమీపంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఇవాళ (ఆదివారం) సముద్రంలో ప్రయాణిస్తున్న ఓ ఫెర్రీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఐదుగురు మృతిచెందగా.. 41 మంది గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫెర్రీలో మొత్తం

## జెన్?-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు- సమాజంలోని ప్రతి వర్గం మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉంది

- మోదీ దార్శనికతతో దేశాన్ని మాదక ద్రవ్య రహితంగా చేయడమే లక్ష్యం
- పీయూశ్ గోయెల్ వెల్లడి



ఢిల్లీ : జెన్? జీ ఎల్లప్పుడూ బీజేపీతోనే ఉన్నారని, సమాజంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఆదివారం అన్నారు. మోదీ ప్రారంభించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?'ను గోయెల్ ప్రశంసించారు. దేశ యువత ఉత్సాహం భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మారుస్తుందని ఆయన అన్నారు. "జెన్? జీ ఎల్లప్పుడూ మాతోనే ఉన్నారు. జెన్? జీ మద్దతు, యువత శక్తి లేకుండా ప్రధాని మూడుసార్లు గెలిచి ఉండేవారు కాదు. సమాజంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీతో నిలబడుతుందనే పూర్తి విశ్వాసంతో మేము ఉన్నాం. భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మన యువత ఉత్సాహం వికసిత్ భారత్?కు పునాది వేస్తుంది. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా యువతీ యువకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగే ఈ సామూహిక పోరాటంలో చేరతారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని పీయూశ్ గోయెల్? అన్నారు.

### రాహుల్ గాంధీ భయపడుతున్నారు!

మరోవైపు ప్రధాని మోదీకి యువతలో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భయపడుతున్నారు అని గోయెల్? అన్నారు. రాహుల్ గాంధీ గతంలో తనకు తానే యువ నాయకుడిగా చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు ఆ స్థాయి ఆదరణ ఆయనకు లేదు అని ఎద్దేవా చేశారు. యువ ఓటర్ల మద్దతు ఎప్పుడూ బీజేపీకే ఉంటుందని అన్నారు. భారత్?ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న మిగతా..2లో

# నా కుమార్తెకు మోదీ కొత్త జీవితాన్ని ప్రసాదించారు'

- నా కుమార్తెను క్షమించి ఆయన గొప్ప మనసును చాటుకున్నారు
- ప్రధాని అత్యంత గొప్ప కానుకగా ఆమెకు పునర్జన్మ లభించింది- బాలిక తల్లి వ్యాఖ్య

**ప్రధానికి బాలిక తల్లి కృతజ్ఞతలు**



ఢిల్లీ : పేపర్? లీక్? వివాదం కారణంగా ఇటీవల దిల్లీ నిరసనల్లో తనను అభ్యంతరకరంగా దూషించిన బాలికను ప్రధాని నరేంద్ర మోదీ క్షమించిన విషయం విధితమే. అయితే, ఆ ఘటనకు మిగతా..2లో

## త్రిరాష్ట్ర కూడలి - కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటుకు చకచకా అడుగులు



2

- త్రిరాష్ట్ర కూడలిలో కుప్పం కార్గో ఎయిర్‌పోర్ట్?కు సన్నాహాలు
- శాంతిపురం, రామకుప్పం మండలాల సరిహద్దు రామాపురం వద్ద ఏర్పాటు
- విమానాశ్రయం, అనుబంధ పరిశ్రమల కోసం మొత్తం వెయ్యి ఎకరాల భూసేకరణ

అమరావతి: సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. త్రిరాష్ట్ర కూడలిలో ఉన్న కుప్పంలో 'కార్గో ఎయిర్‌పోర్ట్'ను సాకారం చేసే దిశగా అధికారులు చర్యలు వేగవంతం చేశారు. శాంతిపురం, రామకుప్పం మండలాల సరిహద్దులో ఉన్న రామాపురం వద్ద దీన్ని ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది.

# ఏపీ - ఆస్ట్రేలియా మధ్య కుదిరిన నాలుగు ఎంవోయూలు

- ఆంధ్రప్రదేశ్ - ఆస్ట్రేలియాల మధ్య నాలుగు ఎంవోయూలు కుదిరాయి.
- ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఎంవోయూలను కుదుర్చుకున్నారు.



అమరావతి, ఆగస్టు 2 : ఆంధ్రప్రదేశ్ - ఆస్ట్రేలియాల మధ్య నాలుగు ఎంవోయూలు కుదిరాయి. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఎంవోయూలను కుదుర్చుకున్నారు. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లో ఈ ఒప్పందాలు చేసుకున్నారు. విద్యా, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఏపీ - ఆస్ట్రేలియా మధ్య ఈ ఒప్పందాలు జరిగినట్లు లోకేశ్ తెలిపారు. తిరుపతిలో సోలార్ తయారీ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్టు పెట్టారు. మిగతా..2లో

## ఏపీ ప్రభుత్వం-ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు



2

- 4 కీలక ఎంవోయూలపై మంత్రి లోకేశ్, ఆస్ట్రేలియా మంత్రి హిల్ సంతకాలు
- క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లో ఒప్పందాలు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఏపీ-ఆస్ట్రేలియా మధ్య ఒప్పందాలు

ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

సోమవారం 03-08-2026

# మొదటిపేజి తరువాయి

## ఏపీ - ఆస్ట్రేలియా మధ్య కుదిరిన నాలుగు ఎంవోయూలు

ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యా, అంతర్జాతీయ అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్‌కి స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. గత సంవత్సరం తన ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా జరిగిన ఫలవంతమైన చర్చల ఫలితంగా, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ, సమ్మిళిత విద్య, విద్యార్థుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశామని వెల్లడించారు. ఈ ఎంవోయూల ద్వారా తమ ఉద్దేశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చామని చెప్పుకొచ్చారు. ఈ అవగాహన ఒప్పంద ఆవిష్కరణ, ప్రతిభ, ఉమ్మడి శ్రేయస్సుపై నిర్మించిన బలమైన ఆంధ్రప్రదేశ్ - ఆస్ట్రేలియా భాగస్వామ్యానికి నాంది పలుకుతుందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి

పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మహాయాగాన్ని వరుసగా 18వ సంవత్సరం నిర్వహించడం అభినందనీయమని మంత్రి తెలిపారు. 1108 మంది మహిళలు ఏకకాలంలో లలితా సహస్రనామ పారాయణం చేయడం అరుదైన ఆధ్యాత్మిక ఘట్టమని వెల్లడించారు. సంతానం, వ్యాపారాభివృద్ధి, కుటుంబ సౌఖ్యం, లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ యాగం సమాజంలో సానుకూల శక్తిని పెంపొందిస్తుందని వివరించారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం ప్రపంచానికి ఆదర్శమని ఉద్ఘాటించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆధ్యాత్మిక విలువలు, నైతికతను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. భక్తి ఉన్న చోట శాంతి ఉంటుందని తెలిపారు. ధర్మం ఉన్న చోట అభివృద్ధి ఉంటుందని వెల్లడించారు. ఈ రెండు కలిసినప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. రైతులు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పరమేశ్వరుడిని, అమ్మవారిని ప్రార్థిస్తున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి.. మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం

### బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి..

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. మొదటి 6 నెలలు కేవలం ఈ పాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలపై అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పాలపై ఉన్న అపోహలను తొలగిద్దామని తెలిపారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే ఆరోగ్య తెలంగాణకు పునాది అని ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి 'తల్లి పాలే తొలి టీకా' సందేశం తీసుకెళ్లాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యంపై సమాజమంతా బాధ్యత తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం

ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం.. ఐదుగురి మృతి, 41 మంది గల్లంతు..

271 మంది ప్రయాణికులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండగా.. మరికొందరిని సురక్షితంగా కాపాడారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇండోనేషియాలోని రెండో అతిపెద్ద నగరమైన తూర్పు జావాలోని సురబయ నుంచి దక్షిణ సులవేసిలోని మకాస్సర్‌కు వెళ్తుండగా ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన ఫెర్రీని ముతియారా సంతోసా-2గా అధికారులు గుర్తించారు. సహాయక చర్యల కోసం తొమ్మిది నౌకలను ఘటనాస్థలికి పంపించారు. నౌకకు నిప్పంటుకున్న వెంటనే భారీగా పొగలు వ్యాపించాయి. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు నిమిషాల వ్యవధిలోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మంటల నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు కొందరు ప్రయాణికులు ఫెర్రీ నుంచి సముద్రంలోకి దూకిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## బోనాలను గతంలో పట్టించుకోలేదు.. కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా

సమైక్య రాష్ట్రంలో బోనాల పండుగను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్ర పండుగగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గుడికి రూ.25 కోట్లు కేటాయించి, పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేటీఆర్ చెప్పారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పార్లమెంట్ స్తంభనకు చెక్ పడాలి!



ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు జాతీయ ప్రాధాన్య అంశాలపై చర్చించి, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలు రూపొందించాల్సిన అత్యున్నత వేదిక అది. కానీ ఇటీవలి కాలంలో పార్లమెంట్ సమావేశాలు నిర్మాణాత్మక చర్చల కంటే నినాదాలు, వాగ్వాదాలు, సభ అంతరాయాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాల్లో కూడా విద్యా వ్యవస్థ, పరీక్షల పారదర్శకత, విద్యార్థుల సమస్యలు, ఇతర రాజకీయ అంశాలపై ప్రతిపక్షం నిరసనలు చేపట్టగా, అధికార పక్షం-ప్రతిపక్షం మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. ఫలితంగా ప్రశ్నోత్తరాల సమయం దెబ్బ తినడంతో పాటు ఉభయ సభలు పలుమార్లు వాయిదా పడింది. దీంతో ప్రజలకు సంబంధించిన అనేక కీలక శాసన కార్యక్రమాలు ఆలస్యమయ్యాయి.. ఇలా పార్లమెంట్ తరచూ స్తంభించడం వల్ల నష్టపోయేది దేశ ప్రజలే.. ప్రజాధనంతో నిర్వహించే సమావేశాలు ఫలవంతంగా సాగకపోవడం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుంది. చట్టాల రూపకల్పన ఆలస్యమవుతుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవ కాశం తగ్గిపోవడంతో పార్లమెంటరీ పర్యవేక్షణ బలహీన పడుతుంది. ప్రజల సమస్యలు చర్చకు నోచుకోకపోవడం ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. అంతేకాకుండా దేశ శాసన వ్యవస్థ పని తీరుపై అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉంది. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, వ్యవసాయం, ఆరోగ్యం, సాంకేతికత, జాతీయ భద్రత వంటి కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై లోతైన చర్చలు జరగాల్సిన అవసరం ఉంది. పార్లమెంట్ సమయం రాజకీయ ప్రతిష్టంభనలకు కాకుండా ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడానికే వినియోగించాలి. అధికార పక్షం విమర్శలను సహనంతో స్వీకరించాలి. ప్రతిపక్షం కూడా ప్రత్యా మ్నాయ విధానాలను బాధ్యతాయుతంగా ప్రతిపాదించాలి. భిన్నాభిప్రాయాలు ప్రజాస్వామ్యానికి బలం. అయితే అవి సభా గౌరవాన్ని కాపాడే విధంగా వ్యక్తమై, సార్థక చర్చలకు దారితీసినప్పుడే పార్లమెంట్ తన అసలు లక్ష్యాన్ని నెరవేర్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టగలదు.

# ఏపీ ప్రభుత్వం-ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

మొదటిపేజి తరువాయి

అమరావతి : ఏపీ ప్రభుత్వం, ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యా, పరిశోధన, పారిశ్రామిక సంస్థల మధ్య క్లీన్ ?ఎనర్జీ, సమ్మిళిత విద్య, మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఇటీవల మంత్రి లోకేశ్ జరిపిన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా అక్కడి ప్రతినిధులను ఆహ్వానించి, రాష్ట్రంలో ఉన్న రాయితీలను వివరించిన ఫలితంగా ఈ చారిత్రాత్మక భాగస్వామ్యం సాధ్యమైంది. ఈ మేరకు ఇవాళ ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేశ్, ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఈ ఎంవోయూలపై ఇరుపక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల్లో భాగంగా విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, ఐఐటీ తిరుపతి, సిడ్నీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ సంయుక్తంగా ఐఐటీ తిరుపతిలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు



చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ పీవీ తయారీ, సోలార్ ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ పరిశోధనలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యూఎన్?ఎస్?డబ్ల్యూ ప్రత్యేక విద్యా శిక్షణా కార్యక్రమాలను రూపొందిస్తుంది. మరోవైపు సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు యూఎన్?ఎస్?డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష కలిసి ఆటిజం, న్యూరోడైవర్స్ విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుల సామర్థ్య పెంపునకు మరో ఒప్పందం చేసుకున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో ఉచితంగా సాంకేతిక ఆధారిత వర్చువల్ కౌన్సెలింగ్ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నాయి. అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, వృత్తి విద్యా సర్టిఫికేషన్ కోసం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్?ల మధ్య నాలుగో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందాలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, పెట్టుబడులకు గల విస్తృత అవకాశాలను ఆస్ట్రేలియా బృందానికి వివరించారు. అనంతరం జూలియన్ హిల్?ను సీఎం శాలువాతో సత్కరించి, ఏపీ బ్రాండ్ అయిన అరకు కాఫీని, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.

# త్రిరాష్ట్ర కూడలి - కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటుకు చకచకా అడుగులు

మొదటిపేజి తరువాయి

శనివారం నాడు విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అట్టహాసంగా ప్రారంభించిన నేపథ్యంలో కుప్పంలోనూ త్వరలోనే విమానాలు ఎగురుతాయనే ఆశాభావం సర్వత్రా వ్యక్తమవుతోంది. విమానాశ్రయం నిర్మాణంతో పాటు పారిశ్రామిక ప్రగతి దిశగా సర్కార్ అడుగులు వేస్తోంది. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి దోహదపడేలా ఈ కార్గో ఎయిర్‌పోర్ట్?ను నిర్మించనున్నారు. ఇందులో టెర్మినల్, రన్‌వే నిర్మాణానికి దాదాపు 500 ఎకరాలను కేటాయించారు. మరో 500 ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. గత నెల మొదటి వారంలో కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు, విమానాశ్రయం అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాను మళ్లీ కుప్పం వచ్చే సరికి ఎయిర్?పోర్ట్?కు భూమిపూజ చేస్తామని ఆయన ప్రకటించారు. దీంతో యంత్రాంగం కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. వెయ్యి ఎకరాల సమీకరణ : ఎయిర్‌పోర్ట్, పరిశ్రమల కోసం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో దాదాపు వెయ్యి ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరిస్తోంది. వాస్తవానికి 2014-2019 టీడీపీ హయాంలోనే విమానాశ్రయ స్థాపనకు అడుగులు పడ్డాయి. అప్పట్లోనే 500 ఎకరాలు సేకరించి రైతులకు పరిహారం కూడా చెల్లించారు. 2019 జనవరిలో సీఎం చంద్రబాబు రామాపురం వద్ద విమానాశ్రయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు కొత్తగా మరో 500 ఎకరాలను అదనంగా సేకరిస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చాలా మంది అన్నదాతలకు పరిహారం అందించారు. విమానాశ్రయానికి మెరుగైన కనెక్టివిటీ కోసం పలమనేరు-క్రిష్ణగిరి జాతీయ రహదారి నుంచి రెండు అప్రోచ్ రోడ్లను నిర్మించనున్నారు. ఈ రోడ్ల కోసం 129 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. శాంతిపురం సమీపంలోని జాతీయ రహదారి (ఎన్‌హెచ్-42) నుంచి మొదటి అప్రోచ్ రోడ్డును నిర్మిస్తున్నారు. అమ్మవారిపేట వరకు 5.5 కిలోమీటర్ల మేర సాగే ఈ రోడ్డు కోసం 51.42 ఎకరాలను సేకరిస్తున్నారు. గుండిశెట్టిపల్లె నుంచి సొన్నేగానిపల్లె, కిలాకిపోడు మీదుగా రెండో అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకు 49.23 ఎకరాలను సమీకరిస్తున్నారు. ఈ రెండు అప్రోచ్ రోడ్ల మధ్య కనెక్టింగ్ రోడ్డు నిర్మాణానికి 25 ఎకరాలను సేకరించనున్నారు. సొన్నేగానిపల్లె, దండికుప్పం రెవెన్యూ పరిధిలో ఈ ప్రక్రియ సాగనుంది. పల్లెలకు కొత్త బీటీ రోడ్లు : శాంతిపురం, రామకుప్పం మండలాల నుంచి విమానాశ్రయం కోసం ప్రతిపాదించిన భూములకు రోడ్ల అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి.



శాంతిపురం-విజలాపురం, కుప్పం-విజలాపురం, రామకుప్పం-విజలాపురం మార్గాల్లో ఇప్పటికే డబుల్ రోడ్ల వసతి అందుబాటులో ఉంది. ఇప్పుడు ఎయిర్‌పోర్ట్, పరిశ్రమల కోసం ప్రతిపాదించిన భూములకు కనెక్టివిటీ పెంచుతున్నారు. దండికుప్పం, అమ్మవారిపేట, సొన్నేగానిపల్లె, కిలాకిపోడు, కడిసినకుప్పం, బొందలగట్టు, మణీంద్రం, ఇందిరానగర్, వెంకటేశపురం తదితర గ్రామీణ రోడ్లపై కొత్తగా బీటీ రోడ్ల నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నారు.

# నా కుమార్తెకు మోదీ కొత్త జీవితాన్ని ప్రసాదించారు"

మొదటిపేజి తరువాయి



సంబంధించి ఆ బాలిక తల్లి తాజాగా స్పందించారు. ప్రధాని క్షమించడంతో తన కుమార్తెకు కొత్త జీవితం లభించిందని భావోద్వేగభరితమయ్యారు. అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించినప్పటికీ బాలికను క్షమించి ఆయన గొప్ప మనసును చాటుకున్నారని పేర్కొన్నారు. ఇవాళ తన కుమార్తె పుట్టినరోజు అని, ఆమెకు పునర్జన్మ లభించిందని, ప్రధాని అత్యంత గొప్ప కానుకగా తమ కుమార్తెకు కొత్త జీవితాన్ని ఇచ్చారని చెప్పారు.

### 'ఇంత పెద్ద తప్పునకు మోదీ క్షమిస్తారని అనుకోలేదు'

మరోవైపు, మోదీ తనను క్షమించడంపై 15 ఏళ్ల విద్యార్థిని భావోద్వేగానికి గురైంది. అంతా అయిపోయిందనుకున్న సమయంలో ప్రధాని చూపిన ఉదారత తనకి రెండోసారి జీవితాన్ని ఇచ్చిందని ఆ బాలిక చెప్పుకొచ్చింది. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో ప్రధానిపై అతి జుగుప్సాకర దూషణలు చేస్తూ ఆ బాలిక వార్తల్లో నిలిచింది. తాను చేసిన ఇంత పెద్ద తప్పునకు మోదీ క్షమిస్తారని అనుకోలేదని తెలిపింది. ప్రధాని సందేశం వినగానే కళ్లలో నీళ్లు తిరిగాయని పేర్కొంది. జంతర్‌మంతర్ కొందరు వ్యక్తులు, యూట్యూబర్లు చెప్పిన మాటల వల్లే తాను ప్రభావానికిలోనై అలా మాట్లాడానని చెప్పింది. ప్రధాని క్షమించినా,. బెదిరింపులు ఆగడం లేదని, గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేస్తామని తనకు మెసేజ్‌లు చేస్తున్నారని పేర్కొంది. కాగా నిరసనల్లో అనేకమంది యువతీయువకులు ప్రధానితో పాటు ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే తప్పుదోవ పట్టిన పిల్లలను శిక్షించడం కంటే వారికి సరైన మార్గం చూపించి మార్చడమే సమాజం చేయాల్సిన పని అంటూ ప్రధాని మోదీ, అందరినీ క్షమిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టుచేశారు.

### మోదీ వీడియో పోస్టు

పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్? జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన నిరసనల్లో తనను లక్ష్యంగా చేసుకుని దుర్భాషలాడిన వారిని క్షమిస్తున్నట్లు మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. సమాజంలోని ఆందోళనను తానర్థం చేసుకున్నానని ఆ వీడియో సందేశంలో పేర్కొన్నారు. వాళ్లంతా మన పిల్లలని, అందులో కొంతమంది తోవ తప్పారని వ్యాఖ్యానించారు. అయితే, వాళ్లకు కావాల్సింది మార్గదర్శనమే కానీ శిక్ష, చట్టపరమైన చర్యలు కాదని పేర్కొన్నారు. అంతేకాదు, జంతర్ మంతర్‌లో ఏం జరిగిందన్నది ప్రపంచం, యావద్దేశం చూశాయని అన్నారు. నిరసన సమయంలో కొంతమంది ఆకతాయి పిల్లలు దుర్భాషలకు దిగారని, వారు మాట్లాడిన మాటలు సభ్య సమాజానికి తగినవి కావని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ సమయంలో తనను, తన దివంగతురాలైన తల్లినీ తిట్టిపోశారని పేర్కొన్నారు. 'మన ఆడబిడ్డలు కూడా ఇలాంటి (దారుణమైన) భాషను వాడగలరన్నది సాంస్కృతికంగా దిగ్భ్రాంతికరం' అని తెలిపారు.

### 'అలా చేసినందుకు క్షమాపణలు చెబుతున్నాను'

అంతకుముందు, మోదీని అభ్యంతరకరంగా దూషించిన బాలిక క్షమాపణ చెప్పారు. తాను స్నేహితులతో కలిసి జులైలో దిల్లీలోని కన్నాట్‌ప్లేస్‌కు వెళ్లానని, ఆ సమయంలో ప్రధానిని అభ్యంతరకరంగా దూషిస్తున్న ఒక సమూహం వారికి ఎదురైందని, తనను ప్రభావితం చేసి అలా మాట్లాడేలా ప్రోత్సహించారని తెలిపారు. అందుకే అలా మాట్లాడానని పేర్కొన్నారు. ఆ పనికి తాను క్షమాపణలు చెబుతున్నానని, ఎవరి కళ్లలోకి సూటిగా చూడలేకపోతున్నాని వాపోయారు. అంతేకాదు, తనను క్షమించాల్సిందిగా దేశంలోని ప్రతి ఒక్కరినీ వేడుకుంటున్నాని అన్నారు. తన వయసు 15 ఏళ్లేనని, ఇదే తన మొదటి, చివరి తప్పు అని అంటూ శనివారం ఒక వీడియో పోస్తు చేశారు. కాగా, మోదీని దూషించిన వీడియో వైరల్ కావడంతో ఆ బాలికపై పోలీసులు ఇదివరకే కేసు నమోదు చేశారు. అనంతరం, ఆ అమ్మాయిని క్షమిస్తున్నట్లు, ప్రధాని శుక్రవారం ఓ వీడియో విడుదల చేశారు.

# జెన్?-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు- సమాజంలోని ప్రతి వర్గం మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉంది

మొదటిపేజి తరువాయి

ప్రధాని మోదీ దార్శనికతకు వారు జై కొడుతున్నారని పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం

1997 నుంచి 2012 మధ్య జన్మించిన యువతను జెన్? జీ ఉంటారు. ప్రధాని మోదీ ఈ రోజు 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?' ప్రారంభించి, 28 వేలకుపైగా ప్రాంతాల్లోని కోటి మందికి పైగా యువతతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. తాము ప్రారంభించిన ఈ కార్యక్రమం వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు, కుటుంబాలు, సమాజం, యావత్ దేశ విస్తృత ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్? సంకల్ప్ అభియాన్? కోసం మాదకద్రవ్య రహిత సమాజం ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా యువత శారీరకంగా ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వంటి వినాశకరమైన అలవాట్లకు శాశ్వతంగా దూరంగా



ఉండాలని ఆయన పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టిన మాదక ద్రవ్య రహిత యువత కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ రహిత సమాజం దేశాభివృద్ధికి ఎంత అవసరమో వివరించారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు 125 ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం ఓ వ్యక్తి కోసమో, ఓ కుటుంబం కోసమో కాదని వాటన్నింటికి మించి దేశం కోసమని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండటమే కాకుండా డ్రగ్స్ లాంటి మహమ్మారులకు దూరంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని చెప్పారు. "ఓ యువకుడు డ్రగ్స్ మహమ్మారి బారినపడితే, అప్పుడు ఆ యువకుడే మాత్రమే కాదు ఓ కల కూడా ఓడిపోతుంది. ఓ కల అంతరించిపోతుంది. ఓ కుటుంబం ఓడిపోతుంది. కుటుంబమంతా నాశనం అవుతుంది. సమాజం కూడా అసహ్యించుకుంటుంది. మత్తు కేవలం శరీరానికి మాత్రమే నష్టం చేయదు. మత్తు ఓ తల్లి నవ్వును కూడా లాగేసుకుంటుంది" అని మోదీ అన్నారు.

# బీజేపీలో ఎక్కువ మంది చందా దొంగలే- ఆ విషయంలో బాధ్యతెందుకు వహించరు?

శిలా పూజ నుంచి విరాళాల చోరీ మొదలైందని ఆరోపించిన కాంగ్రెస్

బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని వ్యాఖ్యలు

అయోధ్యలోని రామమందిరానికి సంబంధించిన విరాళాల చోరీ ఆరోపణల వ్యవహారంలో బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది కాంగ్రెస్. ఆ పార్టీలో ఉన్నవారందరూ చందా దొంగలు కాకపోవచ్చు కానీ, ఎక్కువ మంది కచ్చితంగా అధికార పార్టీలోనే ఉన్నారని పేర్కొంది. రామమందిరంలో జరిగిన ఆ చోరీ కేవలం విరాళాలకు మాత్రమే పరిమితం కాలేదని, ఇది శిలా పూజ సమయం నుంచే మొదలైందని ఆరోపించింది. ఈ మేరకు సీనియర్ కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు. "నేను స్వయంగా అవధ్ ప్రాంతానికి చెందినవాడిని. 1985 - 1990 మధ్య కాలంలో ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వంలో పర్యటక శాఖ మంత్రిగా పనిచేశాను. రామజన్మభూమి ఉద్యమాన్ని నేను చాలా దగ్గరుండి చూశాను. బీజేపీలో ఉన్నవారందరూ చందా దొంగలు అని నేను అనడం లేదు, కానీ ఎక్కువ చందా దొంగలు మాత్రం బీజేపీలోనే ఉన్నారు."

- ప్రమోద్ తివారీ, కాంగ్రెస్ నేత

"రామమందిర నిర్మాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు రామ్ లల్లా హమ్ ఆయేంగే; మందిర్ వహీం బనాయేంగే' (రామలల్లా, మేము వస్తాం- అక్కడే మందిరాన్ని నిర్మిస్తాం) అనేది నినాదంగా ఉండేది. ఆ తర్వాత ఉత్తర్?ప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, మందిరం ఎప్పుడు నిర్మిస్తారని నేను అడిగాను. దానికి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడని సమాధానం వచ్చింది" అని ఆయన చెప్పారు.

'ఆలయం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకోలేదు'

"కేంద్రంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, నేను మళ్లీ అదే ప్రశ్న అడిగాను. అప్పుడు 'ప్రస్తుతానికి వేచి చూడండి' అని సమాధానం వచ్చింది. అసలు నిజం ఏమిటంటే - అయోధ్యలో రామమందిరం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకోలేదు. కేవలం రామమందిర సమస్యను సజీవంగా ఉంచాలని మాత్రమే భావించింది" అని ఆరోపించారు. మరో నిజమేమిటంటే బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని అన్నారు. అయితే రామమందిర నిర్మాణ సమయంలోనే లోక్‌సభ ఎన్నికలు జరిగాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మందిరం కంటే ఎన్నికలే ముఖ్యమయ్యాయని ఆరోపించారు. ఫలితంగా, ఆయన అసంపూర్తిగా ఉన్న మందిరానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారని, ఇది అశుభకరమైన చర్య అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. అసలు పూజా కార్యక్రమాలను శంకరాచార్యులే నిర్వహించి ఉండాల్సింది, కానీ వారిని ఆ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆహ్వానించలేదని ఆయన అన్నారు.

'బాధ్యత ఎందుకు వహించరు?'

ఆ మొత్తం ప్రక్రియ బాధ్యతను ప్రధాని మోదీ స్వయంగా తీసుకున్నారని, ఆలయ ట్రస్ట్‌లోని ప్రతి సభ్యుడిని కూడా ఆయన వ్యక్తిగత ఇష్టాయిష్టాల మేరకే నియమించారని ప్రమోద్ తివారీ ఆరోపించారు. "దీనికి సంబంధించిన ఘనతను మోదీజీ తన ఖాతాలో వేసుకున్నప్పుడు, ఆయన ఎవరికైతే బాధ్యతలు అప్పగించారో వారు చేసిన తప్పులకు లేదా పాపాలకు ఆయన ఎలా బాధ్యత వహించకుండా ఉండగలరు?" అని ఆయన ప్రశ్నించారు. చంపత్ రాయ్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో విరాళాలు, కానుకల చోరీ ఒక వ్యవస్థీకృత విధానంగా మారిందని, తద్వారా కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని ఆయన ఆరోపించారు. విరాళాల చోరీ వ్యవహారం కాలక్రమేణా మరుగున పడి చరిత్రలో కలిసిపోవాలని మోదీ ప్రభుత్వం కోరుకుంటోందని, కానీ ఇది కోట్ల మంది భారతీయుల విశ్వాసంతో ముడిపడి ఉందని ఆయన అన్నారు. నిందితులను గుర్తించామని, చోరీకి గురైన నిధుల వివరాలను లెక్కించామని, దోపిడీకి సంబంధించి తగినన్ని ఆధారాలు ఉన్నాయని చెప్పారు. "దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు సమాధానం చెప్పాలి. కానుకలు, విరాళాలకు సంబంధించిన ఆ అంశాన్ని మేం ప్రజల ముందుకు తీసుకెళ్తాం. దోషులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తాం. సోమవారం నాడు సభలో ఆ విషయాన్ని మళ్లీ లేవనెత్తుతాం."

# శాకాంబరి శోభలో తలంపులమ్మ తల్లి దర్శనం

**ఆషాఢ ఉత్సవాల్లో కూరగాయలు, పండ్లతో దివ్య అలంకరణ...**
**వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**



**తుని, ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్వర్క్:** కాకినాడ జిల్లా తుని మండలం లోవకొత్తూరులోని తలంపులమ్మ తల్లి ఆలయంలో ఆదివారం శాకాంబరి అలంకరణ విశేషంగా నిర్వహించారు. వివిధ రకాల తాజా కూరగాయలు, పండ్లు, పుష్పాలతో అమ్మవారిని దివ్యంగా అలంకరించగా, ఆ రూపాన్ని దర్శించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.ఆషాఢ మాస ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శన ఏర్పాట్లు చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.రోజంతా నిరంతరంగా కొనసాగిన భక్తుల రాకపోకలతో లోవ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శాకాంబరి అలంకరణలో అమ్మవారిని దర్శించడం వల్ల సుభిక్షం చేకూరుతుందని, ప్రకృతి వైపరీత్యాలు తొలగి సమృద్ధి నెలకొంటుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఆషాఢ ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతుండటంతో దేవస్థానం అన్ని ఏర్పాట్లను పటిష్ఠంగా కొనసాగిస్తోంది.

## ఏంటి ఏఆర్ ఫిక్స్ టర్మ్ కార్మికులను పర్మనెంట్ చెయ్యాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్వర్క్ :** ఐడీపీఎల్ లోని ఏంటిఏఆర్ కంపెనీ ఫిక్స్ టర్మ్ కార్మికులు చేస్తున్న ధర్నా కార్యక్రమాన్ని సిపిఐ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు సందర్శించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏంటిఏఆర్ కంపెనీలో సుమారు 450 మంది కార్మికులు గత 10 సంవత్సరలుగా పనిచేస్తునప్పటికి వారిని పర్మనెంట్ చెయ్యకుండా కాంట్రాక్ట్ కార్మికుల్గా పరిగణించడం వల్ల వారికి జీతాలు చాలా తక్కువగా వస్తున్నాయని సుప్రీం కోర్టు చెప్పునటుగా సమాన పనికి సమాన వేతనం తీర్పును ఉల్లగించినట్టేనని కావున ఈ కంపెనీ నిర్దోషిగా ఉంటుందని అన్నారు.కంపెనీలో జరుగుతున్నా కంపెనీలో ఎవరు పట్టించుకోకపోవడం దారుణమని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికుల పోరాటానికి సిపిఐ ఏఐటీయూసీ గా పూర్తి మద్దతు ఉంటుందని ఈ అంశాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబాశివరావు కి తెలియచేసి వారికి మద్దతుగా నిలబడేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథరావు,జావీద్,జంబూ సీఐటీయూ నాయకులు రమేష్,రాజశేఖర్ లక్ష్మణ్ అశోక్ లింగస్వామి లతో పాటు వందలాది మంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులే సమాజ భవిష్యత్తు నిర్మాతలు: మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :** ఉపాధ్యాయులే సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే నిజమైన నిర్మాతలని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, సీనియర్ రాజకీయవేత్త సాముల శివారెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని మల్లన్ననగర్ ప్రాథమిక పాఠశాల నుంచి ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు, ఎస్‌టీయూ సీనియర్ నాయకుడు సాముల వెంకటరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులందరూ సమాజ ఉన్నతికి అంకితభావంతో కృషి చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలని కోరారు.సుమారు మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో సేవలందిస్తూ వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన సాముల వెంకటరెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు.ప్రధానోపాధ్యాయుడిగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి విశేష కృషి చేశారని, ఆయన సుదీర్ఘ సేవా ప్రస్థానం నేటి తరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, సమాజానికి మరింత సేవ చేయడానికి కొత్త ఆరంభమని తెలిపారు. ఈ సందర్భంగా సాముల వెంకటరెడ్డిని అతిథులు, ఎస్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్, మల్లన్ననగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, ఎస్‌టీయూ నాయకులు పాలూరి అంజయ్య, అత్తి వెంకటేశ్వర్లు, నేలపట్ల సత్యనారాయణ, కర్నె వెంకటేశ్వరరావు, చేపూరి నరసింహారావు, ఆర్. శ్రీనివాసరావు, కె.వి. సత్యనారాయణ, కేవీఎన్ మూర్తి, దేవదానం, జక్కుల జయరాం, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, నందిపాటి సైదులు, శ్రీనివాస్ కుమార్, కీత శ్రీనివాసరావు, వేముల శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి రూ. 1.36 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు



**ప్రజా న్యూస్, ఆగస్ట్ 2: విశాఖపట్నం :** ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రభుత్వ విప్, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ లిపి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు)లి గారు స్పష్టం చేశారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చింతలోవ ప్రాంతానికి చెందిన లబ్ధిదారునికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే గణబాబు గారు స్వయంగా లబ్ధిదారుని నివాసానికి వెళ్లి అందజేశారు.లబ్ధిదారుడు: భీంపల్లి హరీష్ బాబు, చింతలోవ, విశాఖపట్నం.మంజూరైన మొత్తం: రూ. 1,36,228/- (అక్షరాలా లక్షా ముప్పై ఆరు వేల రెండు వందల ఇరవై ఎనిమిది రూపాయలు).ఆరోగ్యమే మహాభాగ్యం అని నమ్మే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, పేద కుటుంబాల్లో అనారోగ్యం వల్ల వచ్చే ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు సీఎం సహాయ నిధి ద్వారా పెద్ద కొడుకుగా అండగా నిలుస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరంతర వైద్య సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. లబ్ధిదారుడు హరీష్ బాబు సంపూర్ణ ఆరోగ్యవంతుడు కావాలని ఆకాంక్షిస్తున్నాను."తమ కష్టసమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణమే స్పందించి, ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించినందుకు లబ్ధిదారుడు హరీష్ బాబు మరియు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, అలాగే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇంటికే వచ్చి చెక్కును అందించిన ఎమ్మెల్యే గణబాబు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం



**హుజుర్ నగర్ నియోజకవర్గం , ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :** ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన సుదీర్ఘకాల బాల్య స్నేహితులు చింతలపాలెం మండల కేంద్రంలో ఆదివారం ఆత్మీయంగా కలుసుకుని ఫ్రెండ్షిప్ డేను ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని చేతులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుంటూ తమ స్వచ్ఛమైన స్నేహాన్ని చాటుకున్నారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపి కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో షేక్ మన్సూర్ అలీ, ఐల వెంకన్న గౌడ్, భూతం శ్రీనివాస్, అంజిరెడ్డి, కుందారపు చంద్రం, మాధవరపు ఏడుకొండలు, షేక్ నన్నే సాబ్, గోగుల శ్రీనివాస్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప చరిత్రకు గోడలే లేవా. విద్యార్థుల భద్రతను గాలికొదిలేశారా ?

**ఉన్నత శిఖరాలకు చేరిన పూర్వ విద్యార్థులు.. వసతుల కొరతలో నేటి విద్యార్థులు**
**ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నా.. పాఠశాలకు ఎందుకు కరువైన కనీస వసతులు.**








**సూర్యాపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :** సూర్యాపేట జిల్లాలోనే విశిష్ట చరిత్ర, ప్రత్యేక గుర్తింపు కలిగిన హుజూర్‌నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నేడు కనీస మౌలిక వసతుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందనే ప్రశ్నలు విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, స్థానికుల నుంచి తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఈ పాఠశాలలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, అనుభవజ్ఞులైన సీనియర్ ఉపాధ్యాయులు, నిబద్ధతతో పనిచేసే బోధనా సిబ్బంది ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పేర్కొంటున్నారు. విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, ప్రతిభాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నప్పటికీ, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు మాత్రం ఆ స్థాయిలో అభివృద్ధి చెందకపోవడం ఆందోళన కలిగిస్తోందని వారు అంటున్నారు. అందువల్ల ఈ వార్తలో ప్రస్తావిస్తున్న సమస్య ఉపాధ్యాయుల పనితీరు గురించి కాదని, పాఠశాల భద్రత, భవనాల మరమ్మతులు, ప్రహరీ గోడలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల కొరత గురించేనని స్పష్టం చేస్తున్నారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన ఎందరో విద్యార్థులు నేడు ప్రభుత్వ, ప్రైవేటు, విద్యా, వైద్య, వ్యాపార, సామాజిక, రాజకీయ రంగాలతో పాటు అనేక వృత్తుల్లో ఉన్నత స్థాయిలకు చేరి తమ ప్రతిభను చాటుతూ హుజూర్‌నగర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చారని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఒకప్పుడు ఈ పాఠశాల నుంచి చదువుకుని వెళ్లిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే, అదే పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు మాత్రం సరైన భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు, కిటికీలు, తలుపులు వంటి కనీస సౌకర్యాల కోసం ఎదురుచూడటం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాలమైన క్రీడా మైదానం కలిగిన ఈ పాఠశాలలో అనేక క్రీడా పోటీలు, జిల్లాస్థాయి పోటీలు, భారీ ప్రజా సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, గతంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ పాఠశాల మైదానంలో భారీ సమావేశం నిర్వహించారని స్థానికులు చెబుతున్నారు. పెద్ద కార్యక్రమం నిర్వహించాలంటే ఈ పాఠశాల మైదానమే గుర్తుకు వస్తోంది.. కానీ అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస వసతులు కల్పించాల్సిన సమయంలో మాత్రం అధికారుల దృష్టి ఎందుకు పడటం లేదని ప్రజలు నిలదీస్తున్నారు. పాఠశాల ముందు, వెనుక భాగాల్లో ఉన్న పిట్టగోడలు అత్యంత తక్కువ ఎత్తులో ఉండటంతో చిన్న పిల్లలు సైతం సులభంగా దాటే పరిస్థితి ఉందని, జంతువులు కూడా పాఠశాల ప్రాంగణం, క్రీడా మైదానంలోకి ప్రవేశిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. జంతువులే సులభంగా దూకి పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయంటే విద్యార్థుల భద్రత కోసం ఏర్పాటు చేసిన ప్రహరీ గోడల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. పాఠశాల భద్రతకు పటిష్టమైన ఎత్తైన ప్రహరీ గోడ అత్యవసరం కాగా, ప్రస్తుతం ఉన్న చిన్న పిట్టగోడలతోనే పరిస్థితిని కొనసాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. కొన్ని మూల గదులకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో పాటు గదులను భద్రపరిచే సరైన గడియాలు కూడా లేవని, దీంతో రాత్రి వేళల్లో పాఠశాల ప్రాంగణంలోకి బయటి వ్యక్తులు ప్రవేశించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల గదుల్లో రాత్రి వేళల్లో మద్యం సేవించడం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం జరుగుతోందని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని, పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం, ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్డి కూడా శిథిలావస్థలో ఉండటంపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందలాది విద్యార్థులు చదివే పాఠశాలకు ఒకే మరుగుదొడ్డి సరిపోతుందా. అది కూడా శిథిలావస్థలో ఉంటే విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో బోరు ఉన్నప్పటికీ తాగునీటి సమస్య కొనసాగుతోందని, బోరు నీటి నాణ్యతపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలు ఉన్నాయని, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. గొప్ప చరిత్ర ఉన్న పాఠశాల.. ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, అనుభవజ్ఞులైన సీనియర్ ఉపాధ్యాయులు.. ఉన్నత స్థాయిలకు చేరిన పూర్వ విద్యార్థులు.. జిల్లాస్థాయి కార్యక్రమాలకు వేదికగా నిలిచిన విశాల మైదానం.. అయినప్పటికీ నేటి విద్యార్థులకు మాత్రం చిన్న పిట్టగోడలు, కిటికీలు లేని గదులు, తలుపులు--గడియాలు లేని తరగతి గదులు, శిథిల మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలే మిగలాలా అని ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమాలు నిర్వహించడానికి మాత్రమే ఈ పాఠశాల గుర్తుకు వస్తుందా విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తు విషయానికి వస్తే ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, హుజూర్‌నగర్ మండల విద్యాశాఖ అధికారులు ఇకనైనా స్పందించి పాఠశాలను స్వయంగా సందర్శించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా పరిశీలించాలని, పాఠశాల ముందు--వెనుక భాగాల్లో పూర్తిస్థాయి ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించాలని, కిటికీలు, తలుపులు, గడియాలు లేని గదులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు మరుగుదొడ్లు నిర్మించి శిథిలావస్థలో ఉన్న వాటిని పునరుద్ధరించాలని, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించి నీటి నాణ్యతను పరీక్షించాలని, రాత్రి వేళల్లో అనధికార ప్రవేశాలు, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల బోధనకు తగిన మౌలిక వసతులు కల్పించినప్పుడే విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురాగలరని, గొప్ప చరిత్ర కలిగిన ఈ విద్యాసంస్థను వసతుల కొరతతో వెనుకబడనివ్వకుండా ఆధునిక సౌకర్యాలు, పటిష్ట భద్రత, పరిశుభ్రమైన వాతావరణంతో జిల్లాకే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకుంటారా లేక ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్న ఈ గొప్ప పాఠశాల వసతుల సమస్యలను మరోసారి నిర్లక్ష్యం చేస్తారా అన్న ప్రశ్నకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలు పేర్కొంటున్నారు.

## ఆలయ ధర్మకర్త దుంగ దేవన్ రాజును ఘనంగా సత్కరించిన శ్రీ జై దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ...



**ప్రజా న్యూస్, ఆగస్టు 2,విశాఖపట్నం :** పారిశ్రామిక ప్రాంతం జీ వీ ఎం సీ 61 వ వార్డు పరిధిలో జనతా కాలనీ మెయిన్ రోడ్ నందు కొలువైయున్న శ్రీ జై దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ ఆదివారం జనసేన పార్టీ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ , శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం (జింక్), ఆలయ ధర్మకర్త మరియు జనసేన పార్టీ 61వ అధ్యక్షులు దుంగ దేవన్ రాజు ను సాంప్రదాయకంగా గౌరవించి కండువా వేసి అమ్మవారి మెమోటో అందజేసి ఘనంగా సత్కరించారు, ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ.. శ్రీ జయ దుర్గ అమ్మవారి రజతోత్సవంలో భాగంగా ఆర్థిక సహాయం అందజేసిన దాతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు, ఆలయ ధర్మకర్త దేవన్ రాజు మాట్లాడుతూ.. తల్లి దీవెనలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ.. ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి వెంకట్రావు , సిహెచ్ తారకేశ్వర్ , బి రాము , టి అభినేష్ , జన సైనికులు, వీర మహిళలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకలతో కళకళలాడిన దుర్గాదేవి ఆలయం

**గాజుల అలంకరణలో అమ్మవారి దివ్యదర్శనం... భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ**





**తుని, ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్వర్క్:** తునిలోని శ్రీనివాస్ థియేటర్ ఎదురుగా ఉన్న రాజీవ్ గృహకల్ప శ్రీ దుర్గాదేవి ఆలయంలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని గాజుల అలంకరణతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దివ్య దర్శనం కల్పించారు.భక్తులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు బోనాలతో ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలు, ఆటపాటల మధ్య అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వాసంశెట్టి శ్రీను, కోర్ని చరణ్, మాకిరెడ్డి సాయి, యల్లపు సత్తిబాబు, ఊట శ్రీను, నున్న శివ, చిట్టమ్మ, బేబీ, సత్య, భవాని, శివాని, ఆశ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కరాటే పోటీల్లో తుని విద్యార్థుల సత్తా

**బంగారు, కాంస్య పతకాలతో మెరిసిన శివ కరాటే స్కూల్... విజేతలకు ప్రశంసలు**




**తుని, ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్వర్క్:** విజయవాడలో ఆదివారం నిర్వహించిన 23వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్‌లో తుని శివ కరాటే స్కూల్ విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు.విజయవాడలోని స్టెల్లా మోస్టీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్--11 బాలికల విభాగంలో కె. యశస్వినీ బంగారు పతకం సాధించి విజేతగా నిలిచింది.అదే విభాగంలో కె. నక్షత్ర కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అండర్--8 బాలుర విభాగంలో పి. రుష్విక్ వెంకట్ సాయి కాంస్య పతకం సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ కరాటే సంఘం చీఫ్ కీర్తన్ కొండూరి అభినందించారు. అలాగే శివ కరాటే స్కూల్ ప్రధాన శిక్షకుడు కుర్రా శివకుమార్ కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని విజేతలకు ఆకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి ఉప్పల



**అనంతసాగరం,ఆగస్ట్ 02,ప్రజా న్యూస్ నెట్ వర్క్ :** అనంతసాగరం మండలంలోని సోమశిల గ్రామంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు, గ్రామంలో ఉన్న సమస్యలు, ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉప్పల విజయ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పేదలు, రైతులు, మహిళలు, వృద్ధులు, యువతతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ఏ కుటుంబానికి ఎలాంటి సమస్య ఎదురైనా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రజలు చెప్పిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇంటింటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జే. నారాయణరెడ్డి, కే. అనిల్, రవీంద్ర, సీహెచ్. పెంచలయ్య, సురేష్తో పాటు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ 2 ఏళ్ల నమ్మకం కార్యక్రమం




**అనంతసాగరం, ఆగస్ట్ 02,ప్రజా న్యూస్ నెట్ వర్క్ :** ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలం ఇసుకపల్లి పంచాయతీ పరిధిలోని శంకర్‌నగరం బూత్ నం. 89లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిర్వహిస్తున్న "టీడీపీ-2 ఏళ్ల నమ్మకం" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, అనంతసాగరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి సూచనలతో నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి, యూనిట్ ఇన్‌చార్జి కమ్మ ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్‌నగరం టీడీపీ సీనియర్ నాయకుడు శాఖమూరి వెంకటేశ్వర్లు నాయుడు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.టీడీపీ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రచార కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సానుకూల స్పందన వ్యక్తం చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తమ విశ్వాసాన్ని తెలియజేశారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణే టీడీపీ ప్రభుత్వానికి మరింత బలాన్ని అందిస్తాయని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

## ఎంపీడీవో కార్యాలయం ఎదుట రేపు బీఆర్ఎస్ భారీ ధర్నా

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 2 ప్రజా న్యూస్ నెట్ వర్క్ :** చింతలపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు మండల నాయకత్వం ప్రకటించింది.గుడిమల్కాపురం గ్రామపంచాయతీ నూతన భవనంలో పాలకవర్గం పరిపాలన నిర్వహించకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ నూతన భవనంలో పాలకవర్గానికి పరిపాలన నిర్వహించే అవకాశం కల్పించాలని, సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకత్వం పిలుపునిచ్చింది.

## నాన్న విజయ్ సినిమాకి దర్శకత్వం వహించాలనుంది



తమిళ సూపర్ స్టార్ విజయ్ తనయుడు, దర్శకుడు జాసన్ సంజయ్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాలీవుడ్ ప్రాజెక్టులో తండ్రి విజయ్‌తో పాటు యాక్షన్ స్టార్ జాసన్ స్టాథమ్‌ను డైరెక్ట్ చేయాలనుందని వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జాసన్ మాట్లాడారు. "చిన్నప్పటి నుంచి నేను నాన్నతో పాటు సెట్స్‌కి వెళ్లేవాడిని. అక్కడి వాతావరణం నాకు నచ్చేది. నేను మొదట పైలట్ కావాలనుకున్నా. కొన్నాళ్లకి క్రికెటర్ అవ్వాలనిపించింది. ఇంటర్ చదివేటప్పుడు సినిమాలపై ఆసక్తి పెరిగింది. చిన్నప్పటి నుంచి కథలు చెప్పడం ఇష్టం. దాంతో స్నేహితులకు రకరకాల సంఘటనలు చెప్పేవాడిని. తర్వాత వాటిని రాసుకోవడం అలవాటైంది. కెనడాలో ఫిల్మ్ మేకింగ్ నేర్చుకున్నాక నేను ఏం చేయాలనుకుంటున్నానో క్లారిటీ వచ్చింది. మా నాన్న విజయ్ సినిమాకి దర్శకత్వం వహించాలన్నది నా కల. ఆయనతో పాటు హాలీవుడ్ యాక్షన్ స్టార్ జాసన్ స్టాథమ్‌ను డైరెక్ట్ చేయాలనుకుంటున్నాను. ఈ విషయంపై ఆన్‌లైన్‌లో మీమ్స్, జోక్స్ వస్తాయని నాకు తెలుసు. కానీ, డాడీ జాసన్ స్టాథమ్ కాంబో చాలా బాగుంటుంది '' అని జాసన్ పేర్కొన్నారు.

'సిగ్మా' అనే చిత్రంతో జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. సందీప్ కిషన్ ఇందులో హీరోగా అలరించనున్నారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా జులై 31న థియేటర్లలో రిలీజ్ కావాల్సి ఉండగా, వాయిదా పడినట్లు సమాచారం.

## నన్ను సవాలు చేసే పాత్రలు చేయడానికే నేను ఎప్పుడూ ఇష్టపడతాను: త్రిప్తి డిమ్రి



బాలీవుడ్ యంగ్ బ్యూటీ త్రిప్తి డిమ్రి 'యానిమల్' సినిమాతో విపరీతమైన క్రేజ్‌ను రాబట్టుకున్న ఈ భామ.. ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటూ బాక్సాఫీసు వద్ద సత్తా చాటుతున్నారు. తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్'లో హీరోయిన్‌గా నటిస్తున్నారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. ఇక ఎంత బిజీగా ఉన్నప్పటికీ త్రిప్తి సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ..తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రిప్తి డిమ్రీ, తన సినీ ప్రయాణం గురించి సంచలన విషయాలను పంచుకున్నారు. సినీ ఇండస్ట్రీలో ప్రారంభ రోజుల నుంచి ఇప్పటివరకు సాధించిన విజయంపై మాట్లాడుతూ.. తాను ఎప్పడూ ఎలాంటి ఫార్ములాను నమ్ముకోలేదని, కేవలం సినిమాపై ఉన్న తీవ్రమైన ఇష్టంతోనే ముందుకు సాగుతున్నానని తెలిపారు. ప్రతీ ప్రాజెక్ట్, తాను ఎదుర్కొన్న సవాళ్లు,నేర్చుకున్న పాఠాలే తనను ఈ రోజు ఒక పరిపూర్ణ నటిగా తీర్చిదిద్దాయని ఆమె అభిప్రాయపడ్డారు. విజయాల తర్వాత తనకు వచ్చే కథల తీరు మారిందని చెప్తూ.. ప్రస్తుతం చాలా మంది దర్శకులు వైవిధ్యమైన కథలతో తనను సంప్రదిస్తుండటం ఆనందంగా ఉందని అన్నారు. అయితే కథ ఎంత పెద్దదైనా, రోజు చివరికి తనకు కథ, ఆ పాత్రతో కనెక్షన్ కుదరడం అత్యంత ముఖ్యమని చెప్పారు.. మొదటి నుంచి తనలో మారని ఏకైక విషయం ఇదే అని త్రిప్తి స్పష్టం చేశారు. ఒకే రకమైన పాత్రలకు పరిమితం కావడం గురించి తాను పెద్దగా ఆలోచించనని, మనసుకు హత్తుకునే, తనను సవాలు చేసే పాత్రల వైపే తాను ఆకర్షితురాలినవుతానని వివరించారు. వివిధ రకాల విభిన్నమైన పాత్రలను పోషించడం వల్ల ప్రేక్షకుల నుంచి వచ్చే అంచనాలు తనకు భయం కలిగించవని.. అవి తనను మరింత ఉత్సాహపరుస్తాయని చెప్పారు. ప్రేక్షకులు తనపై ఉంచిన నమ్మకమే ప్రతి రోజూ ఉత్తమంగా పనిచేసేలా ప్రేరణనిస్తుందని తెలిపారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేస్తూ ప్రేక్షకులకు మంచి అనుభూతినిచ్చే కథలలో భాగం కావడమే తన లక్ష్యమని ఆమె చెప్పుకొచ్చారు.

## అఖిల్ 'లెనిన్' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్..

అక్కినేని అఖిల్ కెరీర్‌లోనే మొట్టమొదటి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన భారీ ప్రాజెక్ట్ 'లెనిన్'. భారీ అంచనాల నడుమ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా, మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్ల వర్షం కురిపిస్తూ నిర్మాతలకు లాభాలను తెచ్చిపెట్టింది. ఈ రూరల్ యాక్షన్ డ్రామాలో అఖిల్ సరసన యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించగా, దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం, థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.100 కోట్ల కలెక్షన్లను రాబట్టి అఖిల్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అఖిల్ సరికొత్త మాస్ లుక్, మాస్ ఎలిమెంట్స్, పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. థియేటర్లలో సంచలన విజయం సాధించి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ మాస్ యాక్షన్ డ్రామా, ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 దక్కించుకుంది. ఈ క్రమంలోనే 'లెనిన్' చిత్రాన్ని రాబోయే ఆగస్టు 7వ తేదీ నుంచి తమ ప్లాట్‌ఫామ్‌లో డిజిటల్ స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నట్లు ఒక స్పెషల్ ప్రోమో వీడియో ద్వారా మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ఈ పోస్ట్‌కు గర్జన మొదలవుతోంది. ప్రేమ, ప్రతీకారం, విప్లవాల కథ మీ తెరలను అలరించడానికి సిద్ధంగా ఉంది. లెనిన్ ఆగస్టు 7న, ప్రత్యేకంగా తెలుగు జీ5లో ప్రసారం కానుంది'' అని రాసుకొచ్చారు. థియేటర్లలో మిస్ అయినవారు, మళ్లీ చూడాలనుకునేవారు జీ5లో ఈ బ్లాక్‌బస్టర్ హిట్ సినిమాను చూడొచ్చు.

## ఎనిమిదేళ్ల విరామం తర్వాత వెండితెరపైకి ప్రీతి జింటా



ఒకప్పుడు టాలీవుడ్ ప్రేక్షకులను సైతం మెప్పించిన బాలీవుడ్ నటి ప్రీతి జింటా...సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. మహేశ్ బాబుతో 'రాజకుమారుడు', వెంకటేశ్ సరసన 'ప్రేమంటే ఇదేరా' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు అలరించిన ఆమె, వివాహం అనంతరం సినిమాలకు దూరమయ్యారు. ఇప్పుడు దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఒక భారీ పీరియాడికల్ డ్రామాతో గ్రాండ్ రీఎంట్రీ ఇస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ సరసన ప్రీతి జింటా కథానాయికగా నటించిన లేటెస్ట్ పీరియడ్ డ్రామా మూవీ 'బట్వార్ 1947'. 1947 నాటి దేశ విభజన నేపథ్యంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్ ఖాన్ నిర్మించగా, విలక్షణ దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి తెరకెక్కించారు.

## రూమర్లకు చెక్ పెట్టిన అనుపమ పరమేశ్వరన్



- **తమిళ హీరో ధ్రువ్ విక్రమ్‌తో అనుపమ లవ్ బ్రేకప్ అయిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం**

ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తమిళ్ యంగ్ హీరో ధ్రువ్ విక్రమ్‌తో తన లవ్ లైఫ్, బ్రేకప్ వార్తలపై వస్తున్న ఊహాగానాలపై ఎట్టకేలకు స్పందించింది. నెట్టింట వైరల్ అవుతున్న రూమర్లకు స్వస్తి పలుకుతూ ఆమె చేసిన ఎమోషనల్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గత ఏడాది కాలంగా తన జీవితంలో అనేక ఒడిదుడుకులు, మానసిక సంఘర్షణలు ఎదుర్కొన్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేసింది. ఆ సమయంలో అత్యంత కష్టమైన పరిస్థితులను దాటుకుని ముందుకు రావాల్సి వచ్చిందని తెలిపింది. "గత ఏడాది నా జీవితంలో అత్యంత సంక్లిష్టమైన, కష్టతరమైన ఘట్టం నడిచింది. ఆ కష్టాలను దాటుకుని, ఇప్పుడు మళ్లీ నా జీవితంలో సంతోషం, ప్రశాంతత వైపు అడుగులు వేస్తున్నాను" అని అనుపమ పేర్కొంది. పరిస్థితులు ఎలా ఉన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం, స్వీయ స్వేచ్ఛను ఎంచుకోవడం ఎంతో ముఖ్యమని చెబుతూ... అభిమానులు, శ్రేయోభిలాషులు అందించిన మద్దతుకు ధన్యవాదాలు తెలిపింది. తమిళ యంగ్ హీరో ధ్రువ్ విక్రమ్‌తో ప్రేమాయణం, తదనంతర బ్రేకప్ వార్తలపై మీడియాలో రకరకాల కథనాలు షికారు చేస్తున్న నేపథ్యంలో, ఆమె పరోక్షంగా ఇచ్చిన ఈ స్పష్టతతో ఆ పుకార్లన్నింటికీ తెరపడినట్లయింది.